## అతణ్ణి గుడ్డిగా ప్రేమించిన ఆమెకి తెలిసిన నగ్నసత్యం?

# ఆకర్షణ

## యార్లగడ్డ సరోజినీదేవి కథ

అమ్మా!

అన్న మాధవి గావుకేకతో పాటు లేచి ఆ మంచంమీదనే కూర్చుని అటు యిటూ పట్టిపట్టి చూస్తోంది భయభ్రాంతురాలయి! అంత పెద్ద కేకతో గాఢ నిద్రలో వున్న తల్లి సరస్వతీదేవి త్రుళ్ళిపడి లేచింది.

మాధవి అలా బెదురు బెదురుగా ఆ గది నలువైపులా చూస్తూ కంగారు పడటం చూస్తున్న సరస్వతీదేవికి ఏదయినా పీడకల వచ్చిందేమో? భయపడి వుంటుంది!... అనుకుంది. కప్పుకున్న బ్లాంకెట్‌ని కాళ్లతో తన్నివేసి లేచి వెళ్ళి కిటికీ దగ్గరగా నిలబడి బైటికి చూస్తోంది మాధవి.

సరస్వతీదేవి లేచి వెళ్ళి కూజాలోని మంచినీళ్ళు గ్లాసులోకి వంచి తీసుకువచ్చి మాధవికి యిచ్చింది త్రాగమని!

భయంతో బాధతో పిడచకట్టుకునిపోయిన నాలుకకు చల్లని నీళ్ళు తగిలేసరికి జల్లుమన్నట్లయింది మాధవికి.

"ఏదయినా పీడకల వచ్చిందా మాధవీ?. .." కూతురు దగ్గరకు వెళ్ళి భుజం మీద చెయ్యివేసి ఆప్యాయంగా అడిగింది.

"అవునమ్మా! కలకాదు అది! భయంకరమయిన కల! ఎంతో ఎత్తునుంచి అగాధంలో పడిపోతున్నట్లు! నన్నెవరో బలవంతంగా ఎత్తుకు పోతున్నట్లు ఎవరూ లేని కీకారణ్యంలో ఒంటరిగా నన్ను వదిలివేసి వెళ్ళిపోతున్నట్లు..."

"నిన్ను వదిలివేసి వెళ్లింది ఎవరూ??..."

"ఎవరోనమ్మా! సరిగ్గా మనిషి గుర్తులేదు!"



"నిజంగానే గుర్తులేదా ఆ వ్యక్తి??" కూతురిని గుచ్చిగుచ్చి చూస్తూ ప్రశ్నించింది సరస్వతీదేవి.

"ఉహూ..." తల అడ్డంగా తిప్పింది తెలియదన్నట్లు!

"అక్కడ ఎందుకు నిలబడటం? వచ్చి పడుకో!"

"పడుకుంటే నిద్ర వస్తుంది. నిద్ర

వస్తే పీడకలలు వస్తాయి.''

''పీడకలలు పడుకున్న ప్రతీ రాత్రీ రావు! ఏదో ఒక సందర్భాన్ని బట్టి, ఏదో చూడరాని దృశ్యం చూస్తేనూ,... ఊహించని సంఘటన జరిగినప్పుడు మాత్రమే వస్తాయి. వారం రోజుల నుంచీ నీవు అంతులేని జ్వరంతో పడి వున్నావంటే? ఏవో భయంకరమయిన సంఘటన చూసి నీ మనసు చెదిరి వుంటుంది. అవునా?''

''కాదమ్మా! అలాంటి సంఘటన ఏదీ చూసినట్టు గుర్తు లేదు!''

''శ్రీధర్ అని కలవరించావు!'' కూతురినే చూస్తూ అడిగింది.

''అలా కలవరించానా?'' నిజం?... కానీ శ్రీధర్! శ్రీధర్!...

''తెలుసా??''

''ఊహూ తెలియదమ్మా! తెలియదు! అసలు ఆ పేరుగల వ్యక్తి వున్నాడో లేదో కూడా తెలియదు!'' అంది కంగారుగా!

''సరే!... నీకు తెలియని విషయాన్ని గురించి నేనెందుకు తర్కించాలి? యింక పడుకో! రా మాధవీ!!''

తల్లి అలా అనేసరికి వచ్చి పడుకున్నది మాధవి. బ్లాంకెట్ కప్పి తన మంచంమీద తను పడుకున్నది సరస్వతీదేవి.

మాధవికి కళ్ళు మూత పడలేదు! తాను శ్రీధర్ అన్న పేరు కలవరించటం తల్లి విన్నది!... తాను మరిచిపోవాలనుకునే ప్రయత్నంలో తాను ఓడిపోతోంది!... ఒక ఆడదాని నోటినుంచి మగవాడి పేరు కలవరింతలో వచ్చినదంటే? తల్లికాబట్టి వివరాలు ఏమీ అడగలేదు! అదే యింకెవరయినా వుంటే ఏమనుకునేవారు??

తల్లికి కూడా అనుమానం కలిగింది తనమీద! లేకపోతే అలా తనవైపు తీక్షణంగా చూస్తూ అడగదు!

తనే తొందరపడింది. శ్రీధర్ మనస్తత్వం ఏమిటో? అతను తననుంచి స్వచ్ఛమయిన ప్రేమనే ఆశించుతున్నాడనుకుంది. కాని తన వెనకవున్న ఆస్తిని అంతస్థుని పలుకుబడిని ఆశించి తనను ప్రేమ అనే రంగంలోకి దించి తన అవసరాలకి ఒక పావుగా వినియోగించుకోవాలని అతను చేసిన ప్రతీ ప్రయత్నాన్నీ తన తల్లితండ్రులతో చెప్పి సఫలం చేసింది.

కాని తనకి ఎదురయిన చేదు నిజం ఏమిటి?

''మన వివాహానికి మీ అమ్మా నాన్నగారూ ఎలాగూ ఒప్పుకోరు! నిన్ను వదిలి నేను ఒకక్షణం కూడా వుండలేను. యింత పట్టుబట్టి అంతదూరం ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నానంటే??''

''అంటే? అని నాట్లు కొట్టకు శ్రీధర్! అసలు విషయానికి రా!'' అన్నది తను. ఏ విషయమయినా శ్రీధర్ నోటినుంచే చెప్పించాలన్నది తన అభిప్రాయం!...

''ఢిల్లీ కాబట్టి మనలను ఎవరూ గుర్తించరు. అంత త్వరగా మనలను పట్టుకోలేరు కూడాను! మనం! మనం! లేచివెళ్లిపోయి రిజిష్టర్ మారేజ్ చేసుకుందాం!...''

''అంత తేలికయిన విషయమా? నేను యింట్లో నుంచి వచ్చేయటానికి??...'' భయం భయంగా అంది.

''ఏమున్నది?? నీకున్న బట్టలు, వస్తువులు, యింట్లో వున్న డబ్బునంతటినీ ముందే భద్రపర్చుకోవటం, ఆ పనులన్నీ పూర్తి అవటంతోనే నువ్వు నాకు ఫోన్ చెయ్యి. యిద్దరం కలిసి ఢిల్లీకి వెళ్లేటందుకు అనేక మార్గాలున్నాయి. ఏదో ఒక మార్గంనుంచి చేరుకుందాం గమ్యం!...''

శ్రీధర్ చెప్పిన సూచన బాగా వుందని పించింది తనకి!

నిజానికి తల్లిదండ్రులు శ్రీధర్‌తో వివాహానికి అంగీకరించరు. ఆ సంగతి ఇన్‌డైరెక్టుగా తను తెలుసుకున్నది.

అసలు శ్రీధర్‌తో తన పరిచయం అనుకోకుండా అతి విచిత్రంగా జరిగింది సంవత్సరం క్రితం!

తను ఆరోజు బస్సుకోసం బస్‌స్టాపులో నిలబడింది. ఎంతకీ రాని బస్సుమీద విసుక్కుంటున్నది. అసహనంగా అటు యిటు చూడసాగింది. యింకా ఆ బస్సు స్టాండ్‌లో ఒక్క వ్యక్తి తప్ప యింకెవ్వరూ లేరు! అతనెవరో కూడా తను గమనించలేదు!

ఖాళీగా వెళ్ళుతున్న ఆటోలను ఆపింది. అటువైపు శ్రీనగర్ కాలనీతో ఆఖరు. వెళ్ళేవాళ్ళే గానీ ఈ టైంలో! తిరిగి ఆటోలో వచ్చేవాళ్ళు ఎవ్వరూ వుండరని ఆ సాయంత్రంవేళ ఆటోలవాళ్ళు రారు! వాళ్లలా ఆటోలను ఆపకుండా వెళ్ళుతుంటే విసుగు కలిగింది. తలనెప్పి కూడా వచ్చింది.

''మీరు అర్జంటుగా యింటికి వెళ్ళాలా మేడం!...''

అన్న అపరిచిత కంఠస్వరం వినిపించి వెనుతిరిగి చూసింది తను!

ఆరు అడుగుల బారు, బారుకితగ్గ లావు, లావుకితగ్గ ఎర్రటి ఎరుపు, అందమయిన క్రాఫ్. ఇన్‌షర్ట్‌లో వున్నాడు. ముంజేతి నుంచి మోచేతి మధ్యవరకూ మడిచిపెట్టిన ఫుల్ హాండ్స్ షర్టు! పచ్చని శరీర ఛాయకి నల్ల బెల్టు వున్న వాచీ ఎంతో అందం కలిగించింది. నవ్వితే కాల్గేట్ పేస్ట్ వారి



మోడల్ బాయ్‌గా వుండేటంత అందంగా వున్నాడు. తన చూపుని అతని మీదనుంచి తిప్పుకోలేక పోయింది. యింత అందమయిన వ్యక్తిని తాను యింతవరకూ చూడలేదు. అందుకే చెప్పవాల్సలేకపోయింది.

"మీకు వంట్లో బాగున్నట్టు లేదు. అనీజీగా ఫీలవుతున్నారు!" అనడిగాడు దగ్గర కు వచ్చి!

"గంట నుంచీ బస్సుకోసం ఎదురు చూస్తున్నాను. ఒక్క బస్సూ రాలేదు. అసలే తలనెప్పిగా వుంది. యింతసేపు నిలబడి వుండేసరికి మరింత ఎక్కువయిపోయింది" అంది నుదురుని నొక్కుకుంటూ!

"అయ్యో నా దగ్గర సారిడాన్ టాబ్‌లెట్స్ అయినా లేవే?" జేబులు తడుముకుం టూ అన్నాడు.

"నాకు తల నెప్పిగా వుందని మీకు తెలియదుగా?"

"అవుననుకోండి!... నా కళ్లముందు ఎవరయినా బాధపడితే నేను సహించలేనండి ? యింతకీ మీరు ఎటు వెళ్ళారి?

చెప్పింది తను!

"నాన్నగారు ఏం చేస్తుంటారు?

"ఐ.ఏ.ఎస్!"

"అంటే కలెక్టరా?"

అవునండీ? మాకు స్వంత మేడ వుంది. మా తల్లిదండ్రులకి నేను ఒక్కదాన్నే!"

"అలా అయితే మీరు కారులో రాగల కెపాసిటీ వున్నదే?"

"ఆ లేకేం?... నేను వాడే ఫియట్ రిపేర్‌కి వెళ్ళింది. మా నాన్నగారి కారుని మేము ఎవరం వాడం! యింతవరకూ బస్సు ఎక్కలేదు. ఎలా వుంటుందో చూద్దామనిపించి!"

"అరే చాలా అవస్థ కొనితెచ్చుకున్నారే? అందుకే మీకు తల నెప్పి వచ్చి వుంటుంది. వుండండి! యిప్పుడే వస్తాను!"

అని వడివడిగా నడిచి వెళ్ళిపోయాడు. అతనలా ఎందుకు వెళ్ళుతున్నాడో తెలియలేదు! అతన్ని గురించి తన కెందుకూ అనుకుంది. అలా అనుకున్నదేగాని అతన్ని గురించిన ఆలోచనలు, అతని అందమయిన రూపాన్ని, అతి చురుకుగా మాట్లాడే అతని పెదాల కలయికను, ఎప్పుడూ నవ్వుతూ వుండే ఆ మొహాన్ని అతను వెళ్ళిన మరుక్షణం నుంచీ తనకెందుకూ అనుకుంటూనే ఆలోచించుతోంది.

ఆటో ఆగిన చప్పుడు అవటంతో ఉలిక్కి పడి చూసింది. ఆటోలోనుంచి అతను దిగి తనను ఆహ్వానించాడు.

"రండి! మిమ్ములను మీ యింటివద్ద డ్రాప్ చేసి నేను వెళ్ళిపోతాను!"

అప్పటి వరకూ విసిగెత్తివున్న తను అతను అంతదూరం వెళ్ళి ఆటో తీసుకురావటంతో సంతోషించింది. అందునా తలనెప్పి! కాదనకుండా ఆటో ఎక్కి కూర్చున్నది.

"మీరు పడుతున్న బాధని చూడలేక వెళ్ళి ఆటోని తీసుకు వచ్చాను. అలవాటులేని పని చేస్తే యింత బాధ పడవలసి వస్తుందని మీకు యిప్పటికయినా అనుభవంలోకి వచ్చినట్లున్నది..." అంటున్న అతనివైపు కృతజ్ఞతగా చూసింది. ఆటో ఆగడంతో

ఏమిటన్నట్లుగా కళ్లతోనే సైగచేసి అడిగింది.

"మీకు తలనెప్పిగా వున్నదని! కాఫీ త్రాగితే తగ్గుతుందని!"

అతని మాటల్లోని ఆకర్షణ ఏమిటో? పట్టి బంధించివేసి నట్లనిపించింది. కాదనలే కపోతోంది! అపరిచితుడు అని ఆలోచించిం ది.

"నన్ను మీ ఆప్తుడుగా భావించండి! ముఖ్యంగా మీరు కలెక్టర్ కొండలరావుగార మ్మాయి అనగానే నాలో ఏదో తెలియని గౌరవం మీమీద కలిగింది. రండి!

చిరునవ్వుతో ఆహ్వానించుతుంటే కాద నలేక ఆటో దిగి అతని వెనుకనే హోటల్లోకి వెళ్ళింది.

టిఫిన్‌కి ఆర్డర్ యిస్తుంటే వారించినా వినలేదు!

టిఫిన్ తింటూనే ఏదో ఆలోచన కలిగి అడిగింది అతన్ని.

"మీ గురించి ఏమీ చెప్పలేదు!"

"మీ గురించి మాత్రం ఏం చెప్పారు? ఒక్క కలెక్టర్‌గారమ్మాయినని తప్ప!"

"ఓ!... సారీ మిస్టర్!"

"నాపేరు శ్రీధర్. నేను సి.డబ్ల్యు.లో అసిస్టెంటు ఇంజనీర్‌ని. తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. పెంచి పెద్దచేసిన తల్లికూడా ఇటీవలనే చనిపోయింది. "నా... అన్నవాళ్ళు లేని వంటరివాడిని! బాచిలర్‌ని! ఎవరయినా బాధపడుతుంటే చూడలేను!"

శ్రీధర్ అసిస్టెంట్ ఇంజనీర్ అని విన్న తరువాత ఎంతో ఆనందించింది తను! తనను గురించి ముందే చెప్పి వుండటంవలన గావి తన పేరుని మాత్రం చెప్పింది. తను ఏకాలేజీలో చదివేదీ చెప్పింది.


"నేను మీ కాలేజీ రోడ్డునుంచీ ఈవినిం గ్ వాక్‌కి వెళ్తాను!"

"అయితే మనం కలవవచ్చును!"

"మీకు అభ్యంతరం లేకపోతేనే?"

"అభ్యంతరం నాకు ఎందుకు వుంటుం ది. మీలాంటి మంచివారితో పరిచయం

## వదినా!



వనజాక్షిని నవ్వుతూ అడిగింది జలజాక్షి.

"వదినా!... ఓ గ్లాసుడు పంచదారుంటే ఇవ్వు... రేపు ఇచ్చేస్తా!"

"రేపు ఇచ్చే పంచదార మొన్న తీసుకున్నదా!? నిన్న తీసుకున్నదా?"

"...!!!..."

—సాయి గంగాధర్ చామర్తి
(విజయవాడ).

కావటమే ఒక ఎత్తు! అయిన పరిచయాన్ని నిలుపుకోవటం మరొక ఎత్తు!...''

''మీరు ఏ ఎత్తులో వున్నారు?''

''ఓ మీరు చాలా ఫన్నీగా మాట్లాడుతున్నారే?''

ఇద్దరూ నవ్వుకున్నారు.

కాఫీ త్రాగి బిల్లు చెల్లించి తిరిగి ఆటో ఎక్కారు.

తనను తన యింటిముందు దింపి తను వెళ్ళబోతుంటే లోపలికి ఆహ్వానించింది శ్రీధర్‌ని.

''మన స్నేహం యింతవరకే వుండాలిగాని యింటిలోపలివరకూ వెళ్ళకూడదు. అవసరం అయితే తప్పదనుకోండి! అయినా యిప్పటినుంచీ ఎందుకులెండి! మనం కామ్‌గా వుండటమే మంచిది! వీలుంటే రేపు సాయంత్రం మీ కాలేజీ దగ్గర కలుద్దాం! బై!''

జవాబుకయినా ఎదురుచూడకుండా ఆటోలో వెళ్ళిపోయాడు.

ఆ తొలి పరిచయం అలా అయింది. యింక ఆ తరువాతనుంచి రోజూ సాయంత్రాలప్పుడు వాకింగ్‌కి రావటం, కాలేజీ హోంబెల్లు అవటం ఒకేసారి జరిగేవి! చాలా స్వల్ప వ్యవధిలోనే యిద్దరూ మంచి మిత్రులయిపోయారు. ఒకరి అభిప్రాయాలు మరొకరికి నచ్చటం, తమ తమ జీవితాశయాలు ఏమిటో వివరించుకోటం, పరిచయం అయి రోజులు గడుస్తున్నకొలదీ ఒకరి మీద మరొకరికి ఆకర్షణ పెరగటం, ఆదివారాలు కాలేజీకి సెలవు అయితే శ్రీధర్‌ని కలవలేకపోయానే అన్న బాధతో విలవిలలాడిపోయేది! మనసు దేనిమీదా లగ్నం అయేది కాదు! పిచ్చెత్తినట్లుండేది. ఆ సంగతే శ్రీధర్‌కి చెప్పితే నవ్వాడు.

''నాకూ అలాగే అనిపించుతోంది. అయినా నీతో చెప్పటానికి భయపడ్డాను. నీ నామస్మరణ చేస్తూ స్నానం, భోజనం సంగతే మరిచిపోతాను. ఆదివారం వచ్చిందంటే నాకు ఒక యుగం వచ్చినంత బాధగా వుంటుంది. నీతో చెప్పాలనిపించేది. కాని నన్ను ప్రేమపిచ్చివాడివని హేళన చేస్తావన్న భయంతో ఎప్పటికప్పుడు చెప్పలేకపోయేవాడిని!...''

''నాకూ అలాగే అనిపించుతోంది. బయటికి రావాలంటే మా తల్లిగారి పర్మిషన్ కావాలి! కావాలి అంటే ఆమె వేసే యక్ష ప్రశ్నలకన్నింటికీ జవాబు యివ్వగలిగితేనే విముక్తి లభించుతుంది. యివ్వలేకపోతే ఆ నాలుగు గోడల మధ్యలోనే వుండిపోవాలి! పోనీ ఆదివారాలు కూడా కలుసుకునే ఉపాయం లేదా?''

''నేను ఎలాగూ బాచిలర్‌నే! నాకెలాంటి ఆటంకం లేదు! ఎక్కడికి రమ్మనమని అన్నా, ఆఖరికి ఎక్కడికి ఎగిరిపోవాలన్నా నేను రెడీయే! నీకే అన్నివిధాలా బాధ! ఆ ఉపాయం ఏదో నువ్వే ఆలోచించి చెప్పితే ఆచరించటానికి సిద్ధమే!''

''క్లాసు వుందని మా అమ్మగారితో చెప్పి కాలేజీ దగ్గరకు వస్తాను ఆదివారం ఉదయం పదిన్నరకి. యింకా ఆ సాయంత్రం వరకూ మనం ఎక్కడ తిరిగినా అడిగేవాళ్ళుండరు. మా అమ్మా, నాన్నగారు ఎక్కడికో ఒకచోటికి వెళ్తూ వుంటారు కాబట్టి నాగురించి

పట్టించుకునే తీరిక వారికి వుండదు. సరేనా?''

"ఎంత మంచి సమయం? ఎంత చక్కటి ఉపాయం చెప్పావు మాధవీ? ఆదివారం ఒక్కరోజు మాత్రం నేను చెప్పినట్టు నువ్వు వినాలి! మిగతా ఆరురోజు లూ నువ్వు చెప్పినట్టు నేను వింటాను! అందుకు యిష్టం అయితేనే ఆదివారం నిన్ను కలుస్తాను!''

"అలాగే శ్రీధర్. ఒక్క రోజేగా నువ్వు నన్ను అడిగింది! నీ యిష్టమే నా యిష్టం! ... నువ్వు చెప్పినట్టే వింటాను!''

అలా అంగీకారం కుదిరిన తరువాత అనుకున్న టైంకి కాలేజీ దగ్గర యిద్దరం కలుసుకోవటం, రెక్కలు వచ్చిన పక్షుల్లాగా ఎగిరిపోవటం, ఆఖరికి గెస్టుహౌస్‌లు రిజర్వు చేయించుకునే స్థితిలోకి వచ్చేయటంతో యింక శ్రీధర్‌ని వదిలి వుండటం అసంభవం! అనిపించే రీతిలో ఆకర్షింపబడిపోయాను. ఓ ఆదివారం కాలేజీ దగ్గరకు రాకపోయేసరికి

పిచ్చెత్తిపోయింది తనకి! ఏదో బలమయిన కారణం వుంటేనే తప్ప రాకుండా వుండదు! అని ఎంత సరిపెట్టుకున్నా శ్రీధర్ చేతుల్లో నలిగిపోయివున్న తన శరీరం తిరిగి ఆ అనుభూతికోసం అర్రులు చాచటంతో అదుపులో పెట్టుకోలేకపోతోంది. అప్పుడే మరొక ఆలోచన కూడా కలిగింది.

"శ్రీధర్‌ని వివాహం చేసుకుంటే?''

అంతలోనే తల్లిదండ్రులు, వారి హోదా గుర్తుకు వచ్చింది. తండ్రి కలెక్టర్! తల్లి అనేక మహిళా సమాజాలకి ప్రెసిడెంటు! పలుకుబడి ఆస్తి అంతస్థుగలవారు. ఒక సామాన్యమయిన అసిస్టెంటు ఇంజనీర్‌కి, అందునా వెనుకా ముందూ ఎవరూ లేనివా డితో బంధుత్వం కలుపుకోరు. ఎలా ఈ సమస్యని పరిష్కరించేది! ఆరోజంతా శ్రీధర్ జ్ఞాపకాలతోనే గడిపింది. యింకా ఆరాత్రి అనుకుంది స్థిరంగా! శ్రీధర్‌ని వదిలి తను ఒక్క క్షణం వుండలేదు! తల్లిదండ్రులుకి చెప్పినా అంగీక

## చాంతాడు

★ పాబ్లో డీగోజాన్ ఫ్రాన్సిస్కో డిపౌలాజాన్ నిపోముస్కో మారియా డిలాస్ రెమిడోస్ సిప్రియా డిలా శాంటిస్సిమా ట్రినిడాడ్ రూజ్ పికాసో అనేది ప్రఖ్యాత చిత్రకారుడు 'పికాసో' పూర్తి పేరు.

—బల్లా సుశీలా ప్రమీల



రించరు! వారికి తెలియకుండానే తను అతడిని వివాహం చేసుకోవాలి! వివాహం అతడినే చేసుకోవాలంటే యిక్కడ కుదర దు! దూరంగా వెళ్లిపోయి వివాహం చేసుకో వాలి! అలా అయితేనే తనకి శ్రీధర్ దక్కుతాడు! అతను లేనిదే తన బ్రతుక్కి ఒక అర్థమే లేదు! వుండదు కూడాను!''

అలా దృఢ నిశ్చయానికి వచ్చిన తరువా త తనకి మనసూ శరీరం ఎంతో తేలికయిన ట్లున్నది. మనసు ప్రశాంతంగానూ వున్నది. శ్రీధర్‌ని కలిసి ఈ విషయం చెప్పేయాలి! అనుకున్నది.

ఈ సోమవారమయినా రాలేదు. ఎంతో నిరాశ కలిగింది. గురువారం వచ్చాడు. ఆ రావటంలో ఏం ఉత్సాహం లేదు! ఓలా పడినట్లు, నాలుగు రోజులనుంచి తిండీ, నిద్రా లేని వాడిలాగా వున్నాడు. అతన్ని ఆ పరిస్థితిలో చూసిన తనకి కంగారు. అడిగితే చెప్పడు. బ్రతిమాలగా చివరికి చెప్పాడు.

''తన బెస్ట్ ఫ్రెండ్ అనబడే గిరి ఓ చిన్న చిక్కు సమస్యలో యిరుక్కున్నాడు. అంటే అదేమంత పెద్దది కాదనుకో! ఓ పార్టీనుంచి నాలుగు వందల రూపాయలు లంచం తీసుకుంటూ వుండగా అవినీతి నిరోధక శాఖ వారికి పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసినట్టున్నారు. వాడి భార్యా, బిడ్డలకి వాడికి ఆ జీతమే ఆధారం. వాడి ఉద్యోగం ఊడిపోతే బ్రతికేది ఎలా? వచ్చే జీతాలు చాలక కక్కూర్తి పడటం సహజమే! కక్కూ ర్తి పడక తప్పదు. వాడి విషయమై తను ప్రయత్నాలు చేస్తుంటే పూర్తికావటం లేదు ఎవరిచేతనయినా రికమెండ్ చేయించితే కేసు లేకుండా పోతుంది. నాకు తెలిసిన వారందరి ద్వారా ప్రయత్నించాను! లాభం లేకపోయింది!''

''మా నాన్నగారు కలెక్టర్‌గా? వారు రికమెండ్ చేస్తే మీ ఫ్రెండ్ గిరిమీద కేసు లేకుండా పోతుందేమో?''

''చాలా కరెక్ట్‌గా చెప్పావు మాధవీ. నాకు ఈ ఆలోచనే రాలేదు. అసలు ఆ విషయమే మరిచిపోయాను. ఈ నాలుగు రోజుల నుంచీ నేను పడిన శ్రమ అంతా యింతా కాదు! నువ్వెలాగయినా మీ నాన్నగారితో ఈ సహాయం చేయించు! నేను యింకే ఆదివారం మిస్ కాను!...''

''అలాగే!''

''అందుకు మీ నాన్నగారు అంగీకరించక పోతేనో?''

''నేను చెప్పటం, ఆయన చేయకపోవడం అంటూ వుండదు!''

ఒకవేళ చేయకపోతే సత్యాగ్రహం అనే ఆయుధాన్ని ప్రయోగించుతానుగా? నీకెం దుకు? అతనిమీద కేసు లేకుండా చేయటమే గా నీకు కావలసింది? అడ్రసుయివ్వు!''

అడ్రసు యిచ్చిన తరువాత అన్నాడు.

''నీ మాటమీద చాలాచాలా నమ్మకం వుంది మాధవీ! ఈ పనిచేసిపెట్టావంటే వాడి భార్యా బిడ్డలు రోజూ నీపేరు నామస్మరణగా చేస్తుంటారు. ఎలాగయినా చేయించాలి మీ నాన్నగారితో!''

''తప్పకుండాను!''

ఆ రాత్రే తల్లిలేకుండా తండ్రిదగ్గరకు వెళ్లి అడ్రసు ఆయనకిచ్చి విషయమంతా చెప్పింది.

''అవినీతిపనులు చేసేవాడిని, సి.బి.[...] పట్టుకున్న తరువాత ఎంత రికమెండ్[...] చేస్తేమాత్రం సాధ్యం అవుతుందా? [...] చేస్తే అవినీతిని ప్రోత్సహించినట్లే అవు[...]ది! ఒక జిల్లాకు అధికారినయివుండి నే[...] యిలా ఒక నేరస్థుడిని రక్షించటం [...] చాలా తప్పు అయిన విషయం!'' అన్నా[...] తండ్రి.

''లంచం తీసుకోనివాళ్ళు ఎవరు? [...]తి లేనిది ఎక్కడ? చిన్న గుమాస్తా[...] పెద్ద ఆఫీసర్లవరకూ ఒక జీతాలమీ[...] సరిపోతున్నాదా? పట్టుపడినవాడు నేరస్థు[...] పట్టు పడనివాళ్ళంతా ఘరానా మనుష[...] అతని భార్యాబిడ్డలు బ్రతికి వుండాలంటే[...] మీరా సహాయం చేయవలసిందే!''

తను అలా చెప్పేసరికి తండ్రి యింకేం మాట్లాడలేకపోవటంతో ఎంతో ధైర్యం వచ్చింది.


నాలుగు రోజుల తర్వాత తండ్రి చెప్పాడు.

''నువ్విచ్చిన ఆర్డరు ప్రకారం అన్ని [...]యిరీలు చేయించాను. గిరి అనబడే [...]మీద ఎన్నో అవినీతి కేసులు వున్నాయి [...] డబ్బు పిచ్చి ఎక్కువగా వుందట[...]! లంచం యివ్వనిదే అతను ఎవరికీ [...] చేయడట!... విసిగిపోయిన పార్టీలు [...]వాయట! చాలా వివాదగ్రస్థమయిన [...]ట!...''

''మీరు యివన్నీ చెప్పకండి అతని [...]బంమీద సానుభూతి వుంటే [...]పె [...]వాళ్ళందరూ చావాలనుకుంటే నే[...]!... అంతే!... ఎప్పుడూ అడగనిదా [...] అడిగానన్న ప్రేమ అయినా [...]...''

తండ్రి యింకేం మాట్లాడకుండా అవతలకి వెళ్ళిపోవటంతో తనకి కొండంత ధైర్యం వచ్చింది. శ్రీధర్ ముందు తన మాటని నిలబెట్టుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా వున్నది.

ఆ మరురోజునే తండ్రి గిరిమీద



ఎలాంటి కేసూ లేకుండా చేయించానని చెప్పగానే ఎగిరి గంతు వేసింది.

ఆ వార్త వెంటనే చెప్పేసింది శ్రీధర్‌కి!

థాంక్సు చెప్పాడు తనకి!

ఇంక అప్పటినుంచీ రోజూ సాయంత్రాలు కలుసుకోవడం, ఆదివారాలు గెస్ట్‌హౌస్‌లకి వెళ్ళి కాలక్షేపం చేయటం మామూలయిపోయింది. చివరికి ఒకరోజున తన మనసులోని మాట చెప్పేసింది!

"నీ కిష్టమయితే నాకూ యిష్టమే! కాని యిక్కడయితే మనలనిద్దరినీ బ్రతకనీయరు మీ అమ్మా నాన్నాను... ఎక్కడికయినా వెళ్ళిపోయి వివాహం చేసుకుని మన కలలను పండించుకుందాం!... నాకు ఈ ఆలోచన ఎప్పుడో వచ్చింది! వంటరిగా రాత్రిళ్ళు పడుకోవాలంటే ఎంత నరకం అనిపించుతున్నాదో? యింక నీ జ్ఞాపకాలతో నాకారాత్రి నిద్ర వుండదు. ఏం చేయను? నువ్వు కలెక్టర్‌గారమ్మాయివి! నేనేమో ఓ సాధారణమయిన ఇంజనీర్‌ని!"

"ఈ హెచ్చుతగ్గులుని పాటించేదానివయితే నాతో స్నేహం చేసి వుండేదానివి కాదు! నువ్వు ఊ.. అంటే ఈ క్షణంలో నీతోపాటు ఎగిరి రానూ?"

"ఎంత సంతోషమయిన వార్త చెప్పావు మాధవీ!... ఢిల్లీకి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటాను... అక్కడ యిల్లు దొరకటం అంటే చాలా కష్టం. హోటల్లో వుందాం! అందుకు నా జీతం ఒక్క నాలుగైదు రోజులకి మాత్రమే సరిపోతుంది! మీ నాన్నగారు కలెక్టర్‌గా బాగా సంపాదించి వుంటారు. మీ అమ్మగారిదగ్గిర ఎంతో బంగారం, వజ్రాలు, వైడూర్యాలు వుండి వుంటాయి. వాటినన్నింటినీ ముందే జాగ్రత్త చేసుకుంటే నాకు ట్రాన్స్‌ఫర్ కాగానే ఢిల్లీకి వెళ్ళిపోదాం!..."

శ్రీధర్ అలా అనేసరికి ఎంతో భయపడిపోయిందితను! కానీ అతని ఆకర్షణనుంచి తప్పించుకోలేకున్నది. వదిలి వుండటం అనేది అసంభవం! ఆ తీయని మధురానుభూతులకి తన శరీరంలోని ప్రతీ అణువూ అనుక్షణం ఎదురు చూస్తూ వుంటున్నది. అతనితో లేచి వెళ్ళిపోతే తల్లిదండ్రులకి తలవంపులు వస్తుందని ఆలోచించలేకపోయింది ఆ మైకంలో!

"మీ అమ్మగారితో ఓ చిన్న పని చేయించిపెట్టారి!" అనడిగాడు శ్రీధర్.

"చెప్పు! కాదనే అలవాటు లేదుగా?"

"నా ఫ్రెండ్ రాజు అని యు.డి.సి. పోస్టులోనే వున్నాడు. సీనియర్ హెడ్ క్లర్కు అయ్యే అవకాశం వున్నా ఆఫీసర్ రాజుని కాదని జూనియర్ని ప్రమోట్ చేస్తున్నాడట! ఆఫీసర్‌గారి భార్యకీ మీ అమ్మగారికి ఎంతో స్నేహం అని తెలిసింది. మీ అమ్మగారు ఆఫీసర్ భార్యకి చెప్పితే ఆమె తన భర్తమీద వత్తిడి తీసుకు వచ్చి ప్రమోట్ చేయించగలదట! ఈ పని చేయించిపెట్టకపోతే నా స్నేహితుడికి నా మాటమీద ఏమాత్రం విలువ వుండదు!"

"తప్పకుండా చేయించుతానుగా?" అని హామీ యిచ్చింది తాను! శ్రీధర్‌కి యిచ్చిన హామీ ప్రకారం తన తల్లితో రాజుని సీనియర్ హెడ్‌క్లర్కుగా ప్రమోట్ చేయించి

ఆ విషయం శ్రీధర్‌కి చెప్పింది. అతను ఎంతో సంతోషించాడు. ఆరోజంతా మరో ప్రస్తావన లేకుండా తనను పొగడడమే సరిపోయింది. యిలాంటివే మరికొన్ని పనులు అప్పగించితే తల్లితండ్రులు విసుక్కున్నా పని పూర్తిచేయించి పెట్టింది శ్రీధర్‌కి.

మరింత ఆప్యాయత పెరిగిపోయింది యిద్దరిమధ్యా! ఒక్క ఆదివారాలే గెస్ట్‌హవుస్‌లో వుండేవారు! ఇప్పుడు రోజూ అదే గెస్ట్‌హవుస్‌ని రిజర్వ్ చేయించేసుకున్నారు. సాయంత్రాలు షికార్లకే పరిమితం కావటం లేదు. రాత్రి పదింటి వరకూ గెస్ట్‌హవుస్‌లో కాలక్షేపం చేయటం, అంత ఆలస్యంగా యింటికి వచ్చిన తనను తల్లి అడిగే ప్రశ్నలకి అబద్ధాలతో జవాబు చెప్పి సంతృప్తి పర్చటం. .. తనేవిధంగా తల్లిని సమాధానపర్చటానికి ఎన్ని అబద్ధాలు ఆడిందీ శ్రీధర్‌తో చెప్పి తన చాతుర్యాన్ని అతను మెచ్చుకుంటే ఎంతో గొప్పగా ఫీలయిపోయేది! ఆకర్షణ అలాంటిది! మగవాడి ఆకర్షణలో పడిన ఏ ఆడదీ సమ్మోహనంలో చిక్కుకుపోయి అంత తేలికగా బైట పడలేదన్నది తన విషయంలో రుజువు అయింది.

తల్లి లేని సమయంలో ఒక్కొక్క బంగారపు ఆభరణాన్ని బీరువాలోనుంచి తీసి గదిలో సూటుకేసులో దాచేది! ఖరీదుగల చీరలు, డైమండ్స్ తీసి జాగ్రత్త పడటం! అదనుకోసం చూస్తున్నది!

ఆరోజు ఆదివారం!


ఎప్పటిలాగా పదిన్నరకి కాలేజీకని బయలుదేరాలనుకున్నది తను.

తల్లి వచ్చి అంది—

"స్టేషన్‌కి వెళ్ళాలి! ఈ ఒక్కసారికీ కాలేజీకి వెళ్ళకపోతే ఏమయిందిలే? వారం రోజుల్లో విశ్రాంతిగా వుండేది ఒక్క ఆదివారం! ఈ ఆదివారాలనుకూడా ఎంజాయ్ చేయనీయకుండా స్పెషల్ క్లాసులు పెట్టడం ఏమిటి?"

"వెళ్ళకపోతే ఊరుకోరమ్మా! మా ప్రిన్సిపాల్‌గారు మరీను! అంత మందిలో

## కాలక్షేపం!



డాక్టర్‌ని ఆసక్తిగా అడిగాడు రోగి.

"మీ టేబుల్‌మీద చాలా పుస్తకాలు ఉన్నాయి. చదవడానికి పేషెంట్లకి బోర్ కొట్టదాండీ?"

"అవి పేషెంట్లు నా దగ్గరకి వచ్చేంత వరకూ నాకు బోర్ కొట్టకుండా ఉండటానికి!"

—కె. వెంకటరామ అక్కయ్య,
(పామర్రు)

నిలబెట్టి సంజాయిషీ అడుగుతుంటే తల తీసేసినట్లుగా వుంటుంది...''

''నేను ఫోన్ చేసి చెప్పతానులే!''

''అమ్మో! అంతపని చేయకమ్మా! మీ అమ్మగారితో చెప్పించుతావా? అని తల ఎత్తకుండా చీవాట్లు వేస్తుంది..''

నిజంగా తల్లి ఫోన్ చేస్తే తన గుట్టు రట్టు అయిపోతుందని భయపడిపోయింది. అందునా తల్లి వేసే యక్ష ప్రశ్నలనుంచి తప్పించుకొనుట తనకి సాధ్యం కాదు! తను స్పెషల్ క్లాసులున్నాయని ఆదివారాలు కాలేజీకి వెళ్ళేది ఎందుకో తెలుసుకునే వరకు నిద్రపోరు! తన తండ్రి కలెక్టర్! శ్రీధర్‌ని తన అధికార బలంతో ఏమయినా చేయించ వచ్చును.

శ్రీధర్‌కి ఏమయినా అయితే తను భరించగలదా? అమ్మో?

తన ప్రాణంలో ప్రాణం, తన శరీరంలో శరీరం అయిన తన శ్రీధర్ తనకి కాకుండా అయిన రోజున తను బ్రతకగలదా?

ఒక్క క్షణం విడిచి వుండలేదే? పగలూ రేయీ అతని జ్ఞాపకాలతోనే తను గడుపుతోంది! యింత అనురాగమూర్తి తనకి లభించు తాడా? అసలు ఎన్ని జన్మలెత్తితే శ్రీధర్‌లాంటి ప్రేమమూర్తి లభించుతాడు? తను ఎంతో అదృష్టవంతురాలు కాబట్టి అతనితో అనుకోకుండా పరిచయం కలిగింది. ఒకరిచే త మరొకరు ఆకర్షింపబడ్డారు. ఐక్యమయ్యారు. ఆ అనుభవానందాలను దూరం చేసుకో గలిగేటంత తెలివితక్కువది కాదు! అదను కోసం యిప్పటినుంచే ఆర్థిక విషయాంలో జాగ్రత్త పడుతోంది!

''స్టేషన్‌కి వెళ్ళటానికి ఎందుకింత ఆలోచించుతున్నావు?''

''నాకుండేవి నాకున్నాయి. తప్పేముంది? వెళ్తానుగాని ఎన్నింటికి ట్రైన్ వస్తుంది! ఆ ట్రైన్‌లో వచ్చేది ఎవరు?'' అనడిగింది ఏమాత్రం చిరాకుని ప్రదర్శించకుండా!

''మా పిన్నిగారమ్మాయి! అదే రాధమ్మ అని అంటాము! సన్నగా బారుగా బాబ్డ్ హెయిర్‌తో వుంటుంది. ఢిల్లీ నుంచి వచ్చే ట్రైన్ పదకొండు గంటలకంతా స్టేషన్‌కి వస్తుంది. లేటు కాదట! ఫోన్ చేసి తెలుసుకున్నాను! యింకా ఆలోచించుకుంటూ కూర్చుంటే ఎలా? టైం అవుతోంది! డ్రైవర్ రెడీగా వున్నాడు... వెళ్ళు! వెళ్ళు!''

తల్లి తొందర చేసేసరికి ఎలాగూ డ్రస్సయి వున్నందువలన స్టేషన్‌కి వెళ్ళింది. ఢిల్లీనుంచి వచ్చే మెయిల్ అయితే వచ్చిందిగాని అందులో నుంచి రాధమ్మ అనే తన తల్లి బంధువు మాత్రం దిగలేదు. ప్రతీ కంపార్టుమెంటూ వెతుకుతూ ముందుకి నడుస్తున్న దల్లా ఒక కంపార్టుమెంటు ముందుకి వచ్చి ఆగిపోయింది. ఆగిపోవటమేకాదు! నిర్జన ప్రతిమే అయింది! తన కళ్లని తానే నమ్మలేకపోతోంది.

తను ఎవరిని చూసి ఎవరో అనుకోలేదు కదా?

కళ్ళు నులుముకుని మరీ చూసింది. యింకా యింకా పరిశీలనగా చూసింది. సందేహం లేదు! అతనే!... తన శ్రీధర్! తన కళ్ళు తనని మోసం చేయటంలేదు! చేతులకి ఆ సంకెళ్ళేమిటి? ఇద్దరు పోలీసుల

మధ్యన కూర్చుని వున్నాడు.

"శ్రీధర్!" పెద్దగా పిలిచింది తను.

ఆ పిలుపు పరిచితం అవటంవలన తల ఎత్తి మాధవిని చూసి అంతలోనే తల వంచుకున్నాడు.

"ఎందుకు అతడికి సంకెళ్లు వేశారు? ఎక్కడికి తీసుకెళ్తున్నారు?"

గబగబా కంపార్టుమెంటులోకి ఎక్కి అడిగింది.

ఎవరు మీరు? పోలీసు గద్దించాడు.

తనను గురించి వివరాలన్నీ చెప్పేసరికి ఆ పోలీసు అంతవరకూ సీటుమీద కూర్చుని వున్నవాడల్లా లేచి నిలబడి నమస్కరించి అన్నాడు.

"మీరు కలెక్టర్ కొండలరావుగారి అమ్మాయి అని అనుకోలేదమ్మా! క్షమించండి!... యితను శ్రీధర్ కాదు! గిరిబాబు! పెద్ద దొంగ! చేసేది క్లర్కు ఉద్యోగమయినా కలెక్టర్‌లాగా ఫోజులు కొడుతూ డబ్బున్న సంపన్న కుటుంబాలలోని అమ్మాయిలను తన అందంతో ఆకర్షించుకుని వాళ్లని పెళ్ళిళ్ళు చేసుకుంటానని నమ్మించి లేవదీసుకు వెళ్ళి బొంబాయి, ఢిల్లీలాంటి చోట్ల వ్యభిచార గృహాలకి అమ్మాయిలను అమ్ముకోవటం, యిదేకాదు, ఉద్యోగాలు యిప్పించుతానని నిరుద్యోగులకు ఆశ చూపి వారినుంచి డబ్బు వసూలు చేయటం, తన సెక్షన్‌నుంచి ఓ ఫైల్ కదలాలంటే వేలకి వేలు లంచాలు తీసుకోవటం, పట్టు పడడం, పెద్దపెద్దవాళ్ళ రికమెండేషన్లతో వదిలించుకోవటం, స్మగ్లింగ్ చేయటం, అమ్మాయిలు లొంగకపోతే బ్లాక్‌మెయిల్ చేయటం!

ఒకటనికాదు! అనేక నేరాలలో ఆరితేరిన ఈ ప్రబుద్ధుడు మా కంట పడకుండా తప్పించుకుని తిరుగుతుంటే అనేకమంది తల్లిదండ్రులు యిచ్చిన ఫిర్యాదుని పురస్కరించుకుని అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకి తీసుకెళ్తున్నాం!..."

విన్న తనకి తల తిరిగిపోయింది. తల వంచుకుని కూర్చుని వున్న శ్రీధర్‌ని

## నమ్మకం

★ బెంజమిన్ డిస్రాయిలీ అసలే నిద్రలేమి, దానికి తోడు దెయ్యాలపై నమ్మకముంది. అతను వాటినుంచి తప్పించుకోడానికి తను పడుకునే మంచం నాలుగు కోళ్ళూ ఉప్పులో నింపిన చిన్న పాత్రల్లో వుండేట్టు అమర్చేవాడు. అలా చేస్తేగానీ అతనికి నిద్ర పట్టేది కాదు!



—బల్లా సుశీలా ప్రమీల

కసిదీరా కొట్టాలనిపించింది. ఎంత వంచకుడు? తనలాగా యింకెంతో మంది మోసపోయి వుంటారు. ఎందరెందరో అమ్మాయిలు తమ శీలాన్ని అర్పించుకుని వుంటారు. తననుకూడా లేచి వచ్చేయమన్న కారణం కూడా ఢిల్లీకి తీసుకువెళ్ళి ఏ వ్యభిచార గృహంలోనో అమ్మేయటానికి!

తనను స్వర్గలోకంలో విహరింపచేసింది. తను స్థితిపరురాలు కావటమే కారణం!

"ఇతను మీకు తెలుసా మేడం!"

"తెలియదు! మా బంధువుల అబ్బాయి యిలాగే వుంటాడు. సడన్‌గా చూసేసరికి కంగారు పడ్డాను!"

అని జవాబుకయినా ఎదురు చూడకుండా ఆ కంపార్టుమెంటులోనుంచి దిగి కారు దగ్గరకు ఎలా వచ్చిందో? యింటికి ఎలా చేరిందో? తల్లి అడిగే ప్రశ్నలకి ఏమని జవాబు చెప్పిందో?

అదే మెయిల్‌కి వచ్చిన రాధమ్మపిన్ని అడిగే యక్ష ప్రశ్నలకి జవాబు యిచ్చిందో లేదో? తనకే తెలియనంత మైకంకమ్మి స్పృహ లేకుండా పడిపోయింది!

తనకి స్పృహ వచ్చేసరికి ఎన్నిరోజులు పట్టిందో కాలెండర్‌లోని అంకెలను లెక్కవేసుకుని ఉలిక్కి పడింది.

అంటే తను వారంరోజులు స్పృహ కోల్పోయింది! తను ఈ వారం రోజులూ శ్రీదర్‌ని కలవరించుతునే వున్నదన్నమాట!

తన అందం అనే ఆకర్షణతోను, వాక్చాతుర్యం అనే ఆయుధంతో, అందం, ఆస్తి వున్న అమ్మాయిలను ఆకట్టుకోవటం, వారిని ప్రలోభపెట్టి లేవదీసుకుని వెళ్ళటం, వ్యభిచార గృహాలకి అమ్ముకుని డబ్బు చేసుకోవటం! అతని వృత్తి అయితే? ఆ సంగతి తనకి తెలియక యింటిలో తనకంటూ వున్న డైమండ్సు, గోల్డు, అందినంత డబ్బు తీసుకుని వీలుని బట్టి ఈ యింటిని విడిచి శ్రీధర్‌తో వెళ్ళిపోవాలనుకుని ప్లాన్ చేసింది. యిలా ప్లాన్ చేసింది తనొక్కతే కాదు. ముందు సూచించింది శ్రీధర్. ఆమోదించింది తను.

తల్లి బలవంతంమీద స్టేషన్‌కి వెళ్ళటం వలన తనకో నిజం తెలిసింది. లేనట్లయితే ఎప్పటికీ తెలిసేది కాదు! తను సర్వనాశనం అయి చివరికి దిక్కులేని అభాగ్యురాలుగా బ్రతకవలసి వచ్చేది.

డబ్బున్న అమ్మాయిలను వలలో వేసుకునేందుకు అబ్బాయిల అందం కూడా వ్యాపారానికి పనికివస్తున్నది.

తన అందచందాలతోను, వాక్చాతుర్యంతో తనను ఎంతగా ఆకట్టుకున్నాడో? అతను చెప్పే ప్రతీ వాక్యం తనకి అమృతవాక్కులుగానే అనిపించేది.

ఎంత తెలివితక్కువది కాకపోతే తను అతని మాటలకి లొంగిపోయి తన సర్వస్వం అతనికి అప్పగించింది! తను నేరస్థురాలు! దీనికి పరిష్కారం ఏమిటి?... మగవాడి మాటలు విని మోసపోకుండా దూరంగా వుండటంకంటే పరిష్కారం యింకేం వుంటుంది? మగవాడి అందాలకు ఆడది ఎంతగా ఆకర్షింపబడుతుందో? తన స్థితిని తలుచుకుని మూగగా రోదించింది మనసులోనే మాధవి!...